సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 32 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | గురువారం 23-04-2026


★జిల్లాల వారీగా ఫెర్టిలిటీ రేట్ వివరాలను వివరించిన అధికారులు

★అత్యధికంగా కడపలో 1.99, అత్యల్పంగా విశాఖలో 1.32 శాతంగా టోటల్ ఫెర్టిలిటీ రేటు

★ప్రస్తుతం రాష్ట్రంలో 1.5 సగటుతో టోటల్ ఫెర్టిలిటీ రేటు నమోదు అయినట్టు వెల్లడించిన అధికారులు

★ఈ లక్ష్యం 2.1కి పెంచడానికి తగిన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

★ఈ సమీక్షకు హాజరైన వైద్యారోగ్యశాఖ, ఆర్థిక, స్వర్ణవార్డు గ్రామ శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు

★పిఠాపురంలో జరిగిన ప్రొటోకాల్ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు.

★ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్మెంట్ విధానం అమలుపై ముఖ్యమంత్రి

# చంద్రబాబు నాయుడు సమీక్ష

**నేతల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

**గొడవలు పడటం సరైన పద్ధతి కాదు: సీఎం**

**అమరావతి పనులకు వేగంగ ఇసుక, కంకర**

**పాపులేషన్ మేనేజ్మెంట్‌పై చేపట్టాల్సిన చర్యలపై చర్చ**



పిఠాపురంలో జరిగిన ప్రొటోకాల్ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో సీఎం మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ నేతలు ప్రొటోకాల్ పేరుతో, ఫ్లెక్సీల్లో ఫొటోల ప్రాధాన్యం కోసం ఘర్షణ పడటం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు .పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సమావేశం సందర్భంగా జరిగిన ఈ వివాదంలో మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహరించిన తీరు సరికాదని

మిగతా 2లో

### దస్తగిరి హత్యతో చంద్రబాబు

# డైవర్షన్ రాజకీయం

ఈ కేసులో నిత్యానందరెడ్డిని ఇరికించడమే ధ్యేయం

మంత్రుల తప్పుడు ఆరోపణలు, ఎల్లో మీడియా కట్టు కథలు

సుప్రీం స్టేట్మెంట్ నేపథ్యంలో వివేకా హత్యను ఇకపై వాడుకోలేమనే నిర్ణయం

అందులో భాగంగానే రియల్ ఎస్టేట్ వ్యాపారి దస్తగిరి హత్యను తెరపైకి తెచ్చారు

పదే పదే మంత్రులతో మట్లాడించి వైయస్సార్‌సీపీ మీద బురదజల్లే కుట్ర




మావిగన్ పై ప్రజల్లో జరుగుతున్న చర్చ వల్ల ప్రభుత్వానికి నష్టమని గ్రహించి ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి దస్తగిరి హత్యతో కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కి తెర లేపిందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు ఆరోపించారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు వర్గాల ఘర్షణ నేపథ్యంలో దస్తగిరిని కడప రిమ్స్‌లో నరికి చంపితే, దిగజారిన శాంతిభద్రతలకు సమాధానం చెప్పాల్సిన

మిగతా 2లో

## షా ఫార్ములాతో ఏపీకి 38 ఎంపీ సీట్లు



❄నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతిపాదించిన 50 శాతం పెంపు ఫార్ములా ఏపీకి మేలు చేస్తుందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.

❄అలా కాకుండా 2026 జనాభా లెక్కల ప్రకారం అయితే.. ప్రస్తుతమున్న 25 స్థానాల్లో 5 సీట్లకు కోతపడుతున్నారు

❄చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు వీగిపోవాలనే ఒకే లక్ష్యంతో విపక్షాలు పనిచేశాయని, మహిళలకు అన్యాయం చేసిన విపక్షాలు క్షమాపణ చెప్పాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు.

నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

మిగతా 2లో

### చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య

# రహస్య ఒప్పందాలు ఉన్నాయి

**సీమ ప్రాజెక్టులను చంద్రబాబు గాలికి వదిలేశారు.**

●సీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందన్న కాకాణి

●రాష్ట్ర ప్రయోజనాల విషయంలో చంద్రబాబు మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శ

●రాయలసీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు.



రాయలసీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో

### మాజీ సీఎం నాదెండ్ల

# భాస్కర్ రావు కన్నుమూత

**హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రిలో కన్నుమూత**

●అనారోగ్య, వృద్ధాప్య సమస్యలతో నాదెండ్ల కన్నుమూత

●సాయంత్రం 4 గంటలకు పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు

●1984లో నెల రోజుల పాటు సీఎంగా ఉన్న నాదెండ్ల

●నాదెండ్ల వయసు 90 సంవత్సరాలు




సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు ఇక లేరు. కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్న ఆయన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స

మిగతా 2లో

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'..



⌘పహల్గాం ఉగ్రదాడికి ఏడాది

⌘జర్మనీ నుంచి పాక్‌కు హెచ్చరికలు జారీ చేసిన రాజ్‌నాథ్

⌘భారత్ సైనిక శక్తి మరింత పెరిగిందని వ్యాఖ్య

పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటికి సరిగ్గా ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరణ్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు

మిగతా 2లో

## 'ఇరాన్ మాతో ఒప్పందానికి రావడం తప్ప వారికి మరో మార్గం లేదు.

●కాల్పుల విరమణపై ట్రంప్ కీలక ప్రకటన!

●ఇరాన్, అమెరికా మధ్య రెండో విడత శాంతి చర్చలపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు.




ఇరాన్, అమెరికా మధ్య రెండో విడత శాంతి చర్చలపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. పాకిస్తాన్ అభ్యర్థన మేరకు కాల్పుల విరమణను మరోసారి పొడిగిస్తూ

మిగతా 2లో

## మధ్యప్రాచ్య దేశాలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలి

●ప్రస్తుతం హార్ముజ్ విషయంలో తీవ్ర ప్రతిష్టంభన నడుస్తోంది. అమెరికా, ఇరాన్ రెండు దేశాలు పట్టు వదలకుండా భీష్మించుకొని కూర్చువడంతో తీవ్ర ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి


●హార్ముజ్ జలసంధిలో రవాణాను పునరుద్ధరించాలని ఇరు దేశాలు యుద్ధాన్ని వీడి శాంతి బాట పట్టాలని హితవు పలికారు.



ప్రస్తుతం హార్ముజ్ విషయంలో తీవ్ర ప్రతిష్టంభన నడుస్తోంది. అమెరికా, ఇరాన్ రెండు దేశాలు పట్టు వదలకుండా భీష్మించుకొని కూర్చువడంతో తీవ్ర ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్పందించారు. హార్ముజ్ జలసంధిలో

మిగతా 2లో

## అద్భుత ఆంధ్రాను చూడండి



❖ఆంధ్రప్రదేశ్ పర్యాటకంపై నీతి ఆయోగ్ ప్రశంసలు కురిపించింది.

❖దేశంలోని వివిధ రాష్ట్రాల వైవిధ్య భరితమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ...ఆంధ్రప్రదేశ్ పర్యాటకంపై నీతి ఆయోగ్ ప్రశంసలు కురిపించింది.

❖దేశంలోని వివిధ రాష్ట్రాల వైవిధ్య భరితమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ విడుదల చేసిన 'దివ్య భారత్ - ఏ విండో టు ది సోషల్ ఆఫ్ ఇండియా' నివేదికలో రాష్ట్ర పర్యాటక రంగానికి నీతి ఆయోగ్ పెద్దపీట వేసింది.

మిగతా 2లో

# ధైర్యంగా ఉండండి

➤ఆయన రాజకీయ అనుభవం తరతరాలకు ఆదర్శమని వ్యాఖ్య

➤పులివెందులలో ఘన స్వాగతం పలికిన ప్రజలు

➤నేతలు, కార్యకర్తలకు పేరు పేరునా పలకరింపు

➤సెల్ఫీలు, కరచాలనానికి పోటీపడిన జనం

➤అందుకే ప్రజలకు, ప్రశ్నించే గొంతుకలకు భయపడుతున్నారు

➤ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి చేసిన తప్పేంటి?

➤సీఎంను సూటిగా ప్ర శ్నించిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

➤ఉద్యోగుల సమస్యలు పరిష్కరించమని అడగడమే ఆయన చేసిన నేరమా?

➤హామీలు ఎప్పుడు అమలు చేస్తారని అడిగితే రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రయోగిస్తారా?

➤అతన్ని డిస్మిస్ చేశారంటే మీరు భయపడిపోతున్నారనే కదా..

**నాదెండ్ల భాస్కరరావు మరణం రాష్ట్రానికి తీరని లోటు: జగన్**

**ఏపీ రాజకీయాల్లో నాదెండ్లది విశిష్ట స్థానమని కితాబు**

**కష్టాల్లో ఉన్న వారికి వైఎస్ జగన్ భరోసా**

**చంద్రబాబూ.. తప్పు చేస్తున్నారు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఈ రోజు కన్నుమూసిన సంగతి తెలిసిందే. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతి పట్ల

మిగతా 2లో



### శవరాజకీయాలు మంచిది కాదు..

## ఇకనైనా మానుకోండి



⏩మంత్రి సవిత భావోద్వేగ వ్యాఖ్యలు

⏩ఇకనైనా మానుకోండి..

⏩వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడి పై మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

⏩జగన్‌కు కేవలం దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే తెలుసని, ఆయన ఇకనైనా తన "సైకో" ఆలోచనలను మానేయాలని హితవు పలికారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడి పై మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

మిగతా 2లో

## రోడ్డు భద్రత నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలి

ఎస్సై అనిల్ కుమార్



**ప్యాపిలి ఏప్రిల్ 22 (సీమ కిరణం న్యూస్);** రోడ్డు భద్రత నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలని ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్యాపిలి మండలం, జలదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిగురుమాని సర్కిల్ నందు ఎస్సై అనిల్ కుమార్ బుధవారం వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగంగా, మద్యం సేవించి, మొబైల్ ఉపయోగించి వాహనాలు నడపవద్దని, పరిమితికి మించి వాహనంలో ప్రయాణీకులను అనుమతించరాదని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని వివరించారు.

## కర్నూలు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన చల్లా ఓబులేసు





**కల్లూరు, ఏప్రిల్ 22, (సీమకిరణం న్యూస్) :** నగరపాలక సంస్థ నూతన కమిషనర్ చల్లా ఓబులేసు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం రాత్రి వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో దస్త్రాలపై ఆయన సంతకాలు చేశారు. అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం విభాగధిపతులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## బుక్ కీపర్లకు 140 మొబైల్ ఫోన్ల పంపిణీ

పంపిణీ చేసిన టీడీపీ ఇంచార్జి నల్ల గౌని రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం రూరల్ ఏప్రిల్ 22 (సీమకిరణం న్యూస్) :** మంత్రాలయం నియోజకవర్గంలోని బుక్ కీపర్లకు డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి 140 మొబైల్ ఫోన్లను బుధవారం ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో సేవల అందజేతలో బుక్ కీపర్ల పాత్ర ఎంతో కీలకమని, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి వారి పనితీరును మరింత వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రతి విభాగంలో డిజిటల్ వినియోగాన్ని ప్రోత్సహించడంలో తాము ముందుంటామని పేర్కొన్నారు. ఈ చర్యతో గ్రామ స్థాయిలో పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, బుక్ కీపర్లు పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

తాసిల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి ఏప్రిల్ 22 (సీమకిరణం న్యూస్) :**భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే రీ సర్వే ప్రధాన ఉద్దేశం అని కొత్తపల్లి తాసిల్దార్ ఉమారాణి అన్నారు. ఆమె బుధవారం మండల పరిధిలోని గోకవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి గ్రౌండ్ ట్రూ థింగ్ ప్రక్రియ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ--సర్వేతో భూ రికార్డుల శుద్ధి జరిగి రైతులకు స్పష్టమైన హక్కులు కలుగుతాయన్నారు. రీ--సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేస్తామన్నారు.సుదీర్ఘకాలంగా, హద్దులు, తదితర సమస్యలకు సర్వేలో వేగంగా పరిష్కారం ఉంటుందని చెప్పారు. గ్రామాలలో రైతులు భవిష్యత్‌లో ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తున్నదన్నారు.రైతులు సహకరించాలని,వారి భూములు,పొలాలవివరాలును సక్రమంగా నమోదు చేయించుకోవాలన్నారు.సర్వే పూర్తయిన తర్వాత రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే రాజశేఖర్, గ్రామ విఆర్ఓ శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# వేసవిలో జాగ్రత్తలు పాటిద్దాం ఆరోగ్యం కాపాడుకుందాం

రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే. శ్రీనివాసులు

రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణి



**కల్లూరు, ఏప్రిల్ 21, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు నగరంలోని సమాచార శాఖ భవన్ ప్రాంగణంలో బుధవారం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే.శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేసవిలో జాగ్రత్తలు పాటిద్దాం ఆరోగ్యం కాపాడుకుందాం అనే నినాదంతో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సమాచార శాఖ డిడి కె.జయమ్మ, సెట్కూరు సీఈఓ డాక్టర్ కె.వేణుగోపాల్, ఏపీజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె.హరినాథ్ రెడ్డి, టి.రామ కృష్ణ, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది జనరల్ మెడిసిన్ డాక్టర్ సరయు రెడ్డి, జి.ఎం.డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, ఎజి ఎం ఎస్.ఖాదర్ బాషా హాజరయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా జర్నలిస్ట్ లకు టోపీలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిక్షణం సమాజంలో జరిగే విశేషాలను సేకరించి, వార్తలుగా ప్రచురణ చేస్తూ ప్రజలను చైతన్యం చేయడంలో జర్నలిస్ట్ ల పాత్ర ప్రధమంగా ఉందన్నారు. వార్తల సేకరణలో జర్నలిస్ట్ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాంటి జర్నలిస్ట్ లను వేసవి తాపం నుండి కాపాడేందుకు తమ తృణసాయంగా రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శ్రీనువాసులు టోపీలు పంపిణి చేయడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భూపాల్,జి ల్లా అధ్యక్షులు,విచక్షణ దినపత్రిక ఎడిటర్ రఘు, రాములు దినపత్రిక ఎడిటర్ చంద్రశేఖర్, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత





వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్

పోలీసులకు ఉచిత వైద్య శిబిరం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 22, (సీమకిరణం న్యూస్) :** పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత అని వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ తెలిపారు. ప్రతిరోజు విధుల్లో తీరిక లేకుండా ఉండే పోలీసులు, వారి కుటుంబ సభ్యుల కోసం స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ పోలీసుల కుటుంబాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది తమ విధుల్లో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండేందుకు ఆరోగ్యం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. నిరంతరం ఒత్తిడిలో పనిచేసే పోలీసులకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శిబిరంలో వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, రక్తపోటు, షుగర్, హృదయ సంబంధిత పరీక్షలు మరియు సాధారణ వైద్య పరీక్షలు చేపట్టారు. వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించి, ఆరోగ్యంపై సూచనలు ఇచ్చారు. ఈ శిబిరాన్ని నివాభూప హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో, ఓమిని హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకున్నారు. శిబిరం నిర్వహణలో సహకరించిన ఓమిని హాస్పిటల్ వైద్య బృందానికి మరియు నివాభూప హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థకు పోలీసు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

# వెల్దుర్తి ప్రాజెక్ట్ పరిధిలో పాఠశాల సంసిద్ధత మేళా & స్కూల్ రెడీనెస్ మేళా (ఎస్ ఆర్ ఎమ్) కార్యక్రమం





**వెల్దుర్తి, ఏప్రిల్ 22, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తి మండలంలో బెస్ట్ మదర్స్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రిజిస్ట్రేషన్ స్టాల్ ఏర్పాటు చేసి తల్లులు మరియు చిన్నారుల వివరాలు నమోదు చేశారు. తదుపరి ప్రతి చిన్నారి అభివృద్ధి స్థాయిని ఆధారంగా చేసుకొని తల్లుల సమక్షంలో వివిధ కార్యకలాపాలు నిర్వహించారు. అలాగే (ఎస్ ఆర్ ఎమ్ ) మేళా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి,దాని ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా బడికి సంసిద్ధత కలిగిన చిన్నారులకు తల్లులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు.

అందులో భాగంగా:

1. శారీరక అభివృద్ధి
2. భాషా అభివృద్ధి
3. మేధా అభివృద్ధి
4. సామాజిక.భావోద్వేగ. అభివృద్ధి
5. సృజనాత్మక అభివృద్ధి



ఈ ఐదు అభివృద్ధి రంగాలకు సంబంధించిన కార్యాచరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ప్రాజెక్ట్‌కు చెందిన సూపర్వైజర్ మేడమ్స్ పద్మావతి, శ్రీదేవి, సరస్వతి, సుగుణ, సునీత మరియు పుల్లగుమ్మి అంగన్వాడీ టీచర్లు,శిరీష, ఆదిలక్ష్మి,సులోచన. గోవర్ధనగిరి గ్రామం మహేశ్వరి. శ్రీరంగాపురం గ్రామం పద్మ, రామల్లకోట గ్రామం ఇందిరమ్మ, సుగుణ, లలితమ్మ,పుల్లగుమ్మి హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామస్థులు,తల్లిదండ్రులు మరియు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# పారదర్శకంగా బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టిన... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్




133 మంది పోలీసులకు బదిలీలు.

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 22 (సీమకిరణం న్యూస్) :**సాధారణ బదిలీల్లో భాగంగా బుధవారం కర్నూలు జిల్లాలోని పోలీసు స్టేషన్ లలో ఒకే చోట 5 ఏళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న పోలీసు సిబ్బందికి బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జరిగిన బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ కు మొత్తం 133 మంది హాజరయ్యారు. ఇందులో 15 మంది ఎఎస్సైలు, 25 మంది హెడ్ కానిస్టేబుల్స్ , 93 మంది కానిస్టేబుల్స్ ఉన్నారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ పోలీసు సిబ్బందితో మాట్లాడారు. పలు సూచనలు చేశారు. ఒకే పోలీసుస్టేషన్ లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసులకు నిబంధనల ప్రకారం పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టామన్నారు. గతంలో పని చేసిన పోలీసుస్టేషన్ లు కాకుండా , తమ స్వంత మండలం, నియోజకవర్గం మినహాయించి, ఇతర పోలీసు స్టేషన్ లు ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఖాళీల ఆధారంగా ఉన్న పోలీసు స్టేషన్ ల ను ఎంచుకోవాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహించకుండా సంతృప్తికర బదిలీలతో మరిశీత భాద్యతగా పని చేయాలన్నారు. పోలీసు సిబ్బందికి కోరుకున్న చోటుకే బదిలీలు జరగడంతో బదిలీల పట్ల పోలీసు సిబ్బంది అందరూ ఆనందం వ్యక్తం చేశారు. పోలీసు సిబ్బందిని కోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేయడంతో జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , డిపిఓ ఎఓ విజయలక్ష్మి , డిపిఓ సిబ్బంది ఉన్నారు.

## సైనిక ఘర్షణ సమస్యలను పరిష్కరించలేదు.. మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ తొలి స్పందన ఇదే!



ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్ట పరిస్థితులపై భారత ప్రధాని నరేంద్ర మోదీ గళం విప్పారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కావని, కేవలం శాంతియుత చర్చల ద్వారానే శాశ్వత పరిష్కారాలు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్‌తో భేటీ అనంతరం మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్ట పరిస్థితులపై భారత ప్రధాని నరేంద్ర మోదీ గళం విప్పారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కావని, కేవలం శాంతియుత చర్చల ద్వారానే శాశ్వత పరిష్కారాలు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్‌తో భేటీ అనంతరం మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఉక్రెయిన్ పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రపంచం నేడు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. సైనిక ఘర్షణలు ఏ సమస్యను పరిష్కరించలేవు. ఉక్రెయిన్ అయినా, పశ్చిమ ఆసియా అయినా.. మా మద్దతు ఎప్పుడూ సుస్థిరమైన, దీర్ఘకాలిక శాంతికే ఉంటుంది" అని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఈ విషయంలో భారత్ -- ఆస్ట్రియా ఒకే విధమైన అభిప్రాయంతో ఉండటం విశేషం. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్‌తో జరిపిన భేటీ, ప్రపంచ శాంతి మరియు ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్‌కు ఇది తొలి భారత పర్యటన. ఐరోపా వెలుపల ఆయన ఎంచుకున్న మొదటి దేశం భారత్ కావడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ఈ పర్యటన రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధాలకు కొత్త ఊపిరి పోస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వైపాక్షిక సంబంధాలలో ఒక 'స్వర్ణ అధ్యాయం' అని అభివర్ణించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచ సంస్థలలో మార్పులు రావాలని ఇరు దేశాలు ఏకీభవించాయి. "సంఘర్షణల ద్వారా పరిష్కారాలు లభించవని భారత్, ఆస్ట్రియా బలంగా నమ్ముతున్నాయి. మానవాళి క్షేమం కోసం శాంతి మార్గమే శరణ్యం." అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.ఈ పర్యటన కేవలం రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలనే కాకుండా, ప్రపంచ వేదికపై శాంతి స్థాపన కోసం భారత్ పోషిస్తున్న క్రియాశీలక పాత్రను మరోసారి చాటిచెప్పింది. సాంకేతికత, మౌలిక సదుపాయాలు మరియు నవకల్పనల రంగాల్లో ఆస్ట్రియా సహకారం భారత్ వృద్ధికి మరింత తోడ్పడనుంది.

## పిల్లల కోసం సూపర్ స్కీమ్! విత్‌డ్రా రూల్స్ ప్రయోజనాలు ఇవే!



కేంద్ర ప్రభుత్వం ఛీూా వాత్సల్య పథకాన్ని 2024 జూలై 23న ప్రారంభించింది. మైనర్ పిల్లల ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేయడానికి, పొదుపు అలవాట్లను ప్రోత్సహించడానికి ఇది రూపొందించబడింది. రూ.250తో ఖాతా తెరవవచ్చు. 18 ఏళ్లు నిండగానే ఛీూా టైర్ 1గా మారుతుంది. పిల్లల భవిష్యత్ ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఛీూా వాత్సల్య పథకం, చిన్న వయసులోనే పొదుపు అలవాట్లను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది. 2024 జూలై 23న ప్రారంభమైన ఈ పథకాన్ని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ రూపొందించింది. దీని ప్రధాన లక్ష్యం, పిల్లల పేరుతో దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టి, భవిష్యత్తులో వారికి ఆర్థిక భద్రతను కల్పించడం. ఈ పథకం కింద భారత పౌరులైన 18 సంవత్సరాల లోపు మైనర్లందరూ ఖాతా తెరవడానికి అర్హులు. పిల్లల పేరుతో తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఖాతాను ప్రారంభించి నిర్వహిస్తారు. ఈ ప్రక్రియలో మైనరే ఏకైక లబ్ధిదారుడిగా ఉండేలా పథకం రూపుదిద్దుకుంది. కనీసంగా రూ.250తో ఖాతా ప్రారంభించవచ్చు, అలాగే వార్షిక కనీస సహకారం కూడా అదే. గరిష్ట పరిమితి లేకపోవడం ప్రత్యేకత. తల్లిదండ్రులతో పాటు బంధువులు, స్నేహితులు కూడా ఈ ఖాతాకు విరాళాల రూపంలో డబ్బు జమ చేయవచ్చు. పిల్లవాడు 18 ఏళ్లు నిండగానే ఈ ఖాతా ఆటోమేటిక్‌గా నేషనల్ పెన్షన్ సిస్టమ్ టైర్ 1గా మారుతుంది. దీంతో కొత్త ఖాతా తెరవాల్సిన అవసరం లేకుండా, దీర్ఘకాలికంగా కాంపౌండింగ్ ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. ఖాతాదారుడు విద్య, వైద్య అవసరాలు వంటి ప్రత్యేక కారణాల కోసం 25 శాతం వరకు పాక్షిక ఉపసంహరణ చేసుకునే వీలుంది. నిబంధనల ప్రకారం 18 ఏళ్లలోపు రెండుసార్లు, అలాగే 18 నుండి 21 ఏళ్ల మధ్య మరో రెండుసార్లు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఖాతాదారుడు మేజర్ అయిన తర్వాత కొత్తగా ఖ్ఙ పూర్తి చేయడం తప్పనిసరి. 21 సంవత్సరాల వయస్సు వరకు ఈ పథకంలో కొనసాగవచ్చు లేదా రెగ్యులర్ ఛీూాకు మారవచ్చు. మొత్తం డిపాజిట్ రూ.8 లక్షల కంటే తక్కువగా ఉంటే పూర్తి మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ అది దాటితే కొంత భాగాన్ని పెన్షన్ కోసం వినియోగించాల్సి ఉంటుంది. పెట్టుబడి ఎంపికల పరంగా కూడా ఈ పథకం సౌలభ్యాన్ని అందిస్తుంది. గరిష్టంగా 75 శాతం వరకు ఈక్విటీలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. యాక్టివ్ ఛాయిస్ ద్వారా సంరక్షకుడు పెట్టుబడి కేటాయింపులను స్వయంగా నిర్ణయించవచ్చు. లేకపోతే ఆటో ఛాయిస్ ద్వారా వయస్సును ఆధారంగా చేసుకుని లైఫ్ సైకిల్ ఫండ్‌లో పెట్టుబడులు ఆటోమేటిక్‌గా కేటాయించబడతాయి.

## బ్యాంకు లాకర్‌లో ఎన్ని గ్రాముల బంగారం ఉంచవచ్చు? ఆర్‌బిఐ నిబంధనలు ఏంటి?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. బ్యాంకు లాకర్‌లో ఉంచగల బంగారం గరిష్ట పరిమాణంపై నిర్దిష్ట పరిమితి ఏదీ లేదు. అయితే, లాకర్‌లో ఉంచగల బంగారం పరిమాణం బ్యాంకు విధానంపై ఆధారపడి ఉంటుంది. ఇది కాకుండా.. చాలా మంది ఇంట్లో బంగారం ఉంచుకోవడానికి భయపడతారు. అప్పుడు వారి నమ్మకం బ్యాంకు లాకర్‌పై పడుతుంది. అయితే, బ్యాంకు లాకర్‌లో మీకు కావలసినంత బంగారం ఉంచుకోలేరు. లాకర్‌లో సరిగ్గా ఎన్ని గ్రాముల బంగారం ఉంచవచ్చు? ఎక్కువ బంగారం ఉంచితే ఏమవుతుంది? భారతీయ కుటుంబంలో దాదాపు ప్రతి ఒక్కరి దగ్గర బంగారం ఉంటుంది. కొందరి దగ్గర బంగారు ఆభరణాలు, మరికొందరి దగ్గర బంగారు నాణేలు లేదా కడ్డీలు ఉంటాయి. అయితే, దొంగతనం జరుగుతుందనే భయంతో చాలామంది బంగారాన్ని ఇంట్లో ఉంచుకోరు. బ్యాంకు లాకర్ ఒక సురక్షితమైన ప్రదేశం. అయితే, లాకర్‌లో బంగారాన్ని ఉంచినందుకు బ్యాంకు ప్రత్యేక రుసుము వసూలు చేస్తుంది.

ఎంత బంగారం ఉంచుకోవచ్చు?

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. భారతదేశంలో వివాహిత మహిళలు తమ వద్ద 500 గ్రాముల బంగారం ఉంచుకోవచ్చు. అవివాహిత మహిళలు 250 గ్రాముల బంగారం ఉంచుకోవచ్చు. పురుషులు తమ పేరు మీద గరిష్టంగా 100 గ్రాముల బంగారం ఉంచుకోవచ్చు. అదేవిధంగా వారు బ్యాంకు లాకర్లలో ఉంచుకోగల బంగారం పరిమాణంపై కూడా పరిమితి ఉంది.

ఒక లాకర్‌లో ఎంత బంగారం ఉంచవచ్చు?

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. బ్యాంకు లాకర్‌లో ఉంచగల బంగారం గరిష్ట పరిమాణంపై నిర్దిష్ట పరిమితి ఏదీ లేదు. అయితే, లాకర్‌లో ఉంచగల బంగారం పరిమాణం బ్యాంకు విధానంపై ఆధారపడి ఉంటుంది.

## 2021లో కొన్న బంగారానికి ఇప్పుడు లాభం ఎంతో తెలిస్తే మతిపోతుంది!




### 2021లో బంగారం కొనుగోలు చేసిన వారు ఇప్పుడు ఎంత లాభం?

బంగారం ధర రోజురోజుకీ పెరుగుతోంది. దీని కారణంగా బంగారం కొనడం ఒక మంచి పెట్టుబడిగా పరిగణిస్తారు. ఈ పరిస్థితుల్లో మీరు 2021 నుండి ప్రతి సంవత్సరం అక్షయ తృతీయ నాడు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారు నాణెం కొనుగోలు చేసి ఉంటే, ఈ రోజు అది ఎంత లాభాన్ని ఇచ్చి ఉండేదో లెక్కలు వేస్తే ఆశ్చర్యమేస్తుంది. 2021లో ఒక సవరన్ బంగారం ధర రూ.46,500గా ఉంది. ఆ తర్వాత 2022లో అది రూ. 51,510, 2023లో రూ. 61,300, 2024లో రూ. 73,240, 2025లో రూ. 96,500గా ఉంది. ఏటా బంగారం ధర ఎలా పెరుగుతూ వస్తోందో ఇది స్పష్టంగా చూపిస్తుంది. దీని ప్రకారం, మీరు 2021లో 10 గ్రాముల బంగారు నాణెం కొనుగోలు చేసి ఉంటే, 5 సంవత్సరాలలో దాదాపు 135 శాతం లాభం పొంది ఉండేవారు. ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.1,55,000గా ఉంది. అంటే మన లాభం ప్రతి సంవత్సరం 39 నుండి 44 శాతం వరకు పెరిగిందని అర్థం. బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, కేంద్ర బ్యాంకుల బంగారు నిల్వలు పెరగడం, అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు అని చెబుతున్నారు. ప్రతి సంవత్సరం చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలంలో పెద్ద లాభాలను అందిస్తుందని ఈ ఉదాహరణ స్పష్టంగా చూపిస్తుంది. అందువల్ల అక్షయ తృతీయ వంటి సాంప్రదాయ రోజులలో బంగారం కొనడం కేవలం నమ్మకానికి సంబంధించిన విషయంగానే కాకుండా, ఒక బలమైన పెట్టుబడిగా కూడా మారింది. అందుకే ఆ రోజున ప్రజలు బంగారు ఆభరణాలు కొనడానికి దుకాణాలకు ఉత్సాహంగా తరలివస్తారు.

ప్రతి సంవత్సరం చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలంలో పెద్ద లాభాలను అందిస్తుందని ఈ ఉదాహరణ స్పష్టంగా చూపిస్తుంది. అందువల్ల అక్షయ తృతీయ వంటి సాంప్రదాయ రోజులలో బంగారం కొనడం కేవలం నమ్మకానికి సంబంధించిన విషయంగానే కాకుండా.. అక్షయ తృతీయ రోజున బంగారం నగలు ధరిస్తే ఏడాది పొడవునా ఇంట్లో సంపద పెరుగుతుందని భారతీయులలో ఒక నమ్మకం ఉంది. దీని కారణంగా ప్రజలు ఆ రోజున సాధారణం కంటే ఎక్కువగా బంగారంపై పెట్టుబడి పెడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ -- అమెరికా మధ్య ఇటీవల నెలకొన్న యుద్ధ ఉద్రిక్తత బంగారం, వెండి ధరలలో అస్థిరతను సృష్టించింది. దీని కారణంగా ఈ సంవత్సరం అక్షయ తృతీయ నాడు బంగారం అమ్మకాలు ఎలా ఉంటాయోనని అందరూ ఎదురుచూస్తున్నారు.

## మీకు నెలకు రూ.61,000 పెన్షన్ కావాలా? పీపీఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌తో సాధ్యమే ఎలాగో చూడండి!

మీకు నెలారీగా 61 వేల రూపాయల పెన్షన్ కావాలంంటే మీకో అద్భుతమైన స్కీమ్ అందుబాటులో ఉంది. అదే పీపీఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్. దీని వల్ల కోటి రూపాయలకుపైగా బెనిఫిట్ పొందవచ్చు. పైగా మీరు నెలకు రూ.61,000 వరకు పెన్షన్ కూడా పొందవచ్చు. ఈ స్కీమ్ పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన రిటైర్మెంట్ పథకాల్లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (PPF) ఒకటి. ప్రభుత్వ మద్దతు, స్థిరమైన రాబడి, పన్ను రహిత ప్రయోజనాల వల్ల ఇది సురక్షితమైన దీర్ఘకాలిక పెట్టుబడి మార్గంగా పేరుపొందింది.



**పీపీఎఫ్ ప్రత్యేకతలు:**

వడ్డీ రేటు: ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పీపీఎఫ్‌పై 7.1% వార్షిక వడ్డీని అందిస్తోంది. ఇక పెట్టుబడి పరిమితి విషయానికొస్తే.. ఒక ఆర్థిక సంవత్సరంలో కనిష్టంగా రూ.500 నుండి గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయవచ్చు. ఇక లాక్-ఇన్ పీరియడ్: ఈ పథకం కాలపరిమితి 15 ఏళ్లు. అయితే, అవసరమైతే దీనిని 5 ఏళ్ల చొప్పున ఎన్నిసార్లైనా పొడిగించుకోవచ్చు.

**రూ.1 కోటి నిధిని ఎలా సమకూర్చుకోవాలి?**

మీరు క్రమశిక్షణతో పెట్టుబడి పెడితే, పీపీఎఫ్ ద్వారా కోటి రూపాయల నిధిని సులభంగా సాధించవచ్చు. దాని లెక్కలు ఇలా ఉన్నాయి.

ఏడాదికి పెట్టుబడి: రూ.1,50,000 (నెలకు రూ.12,500)

మొత్తం కాలపరిమితి: 25 ఏళ్లు (15 ఏళ్ల ప్రాథమిక గడువు ం 5 ఏళ్ల చొప్పున రెండు పొడిగింపులు)

వడ్డీ రేటు: 7.10%

మీరు పెట్టుబడి పెట్టే మొత్తం: రూ.37,50,000

మీకు వచ్చే వడ్డీ: రూ.65,58,015

మెచ్యూరిటీ విలువ: రూ.1,03,08,015 (అక్షరాలా కోటి రూపాయల పైమాటే)

**నెలకు రూ.61,000 పెన్షన్ పొందడం ఎలా?**

మీరు 25 ఏళ్ల తర్వాత ఈ కోటి రూపాయల నిధిని విత్ డ్రా చేయకుండా అలాగే పీపీఎఫ్ ఖాతాలో ఉంచినట్లయితే, దానిపై వచ్చే వడ్డీనే మీకు పెన్షన్‌లా ఉపయోగపడుతుంది. మీ వద్ద ఉన్న రూ.1,03,08,015 నిధిపై 7.1% వడ్డీ లెక్కిస్తే, ఏడాదికి రూ.7,31,869 వడ్డీ వస్తుంది. ప్రతి ఆర్థిక సంవత్సరం ముగింపులో ఈ వడ్డీ మొత్తాన్ని మీరు విత్ డ్రా చేసుకోవచ్చు. ఈ వార్షిక వడ్డీని 12 నెలలకు విభజిస్తే: రూ.7,31,869 / 12 = రూ.60,989 (సుమారు రూ.61,000). ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ విధానంలో గొప్ప విషయం ఏమిటంటే, మీరు ప్రతి ఏటా రూ.7.31 లక్షల వడ్డీని వాడుకుంటున్నా, మీ అసలు నిధి రూ.1.03 కోట్లు మాత్రం అలాగే ఉంటుంది. ఇది మీ భవిష్యత్తు అవసరాలకు లేదా వారసులకు ఒక ఆస్తిలా మిగిలిపోతుంది. సురక్షితమైన, రిస్క్ లేని రిటైర్మెంట్ కోరుకునే వారికి పీపీఎఫ్ ఒక అద్భుతమైన వరం.

## డ్రైవర్ల ఆటో, ట్యాక్సీ లైసెన్స్‌ల రద్దు.. ఆ ప్రభుత్వం కీలక నిర్ణయం అసలు మ్యాటర్ ఇదే!



ఆటో, ట్యాక్సీ డ్రైవర్లందరికి షాకిచ్చింది ఆ ప్రభుత్వం. డ్రైవర్ల ఆటో, ట్యాక్సీల లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించింది. అయితే ఆ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కొందరు మద్దతు తెలుపుతుండగా, మరి కొందరు వ్యతిరేకత తెలుపుతున్నారు. అయితే లైసెన్సింగ్ నిబంధనలలో భాగమేనని.. డ్రైవింగ్ లైసెన్స్‌లో ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. లైసెన్స్ పొందిన ఆటో-రిక్షా, టాక్సీ డ్రైవర్లందరికీ మరాఠీ భాషా పరిజ్ఞానం తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఒక కీలకమైన, కఠినమైన నిబంధనను అమలు చేసింది. భాష రాకుంటే ఆటో, ట్యాక్సీల లైసెన్స్‌లను రద్దు చస్తామని హెచ్చరించింది. మహారాష్ట్ర దినోత్సవంగా పాటించే మే ??1వ తేదీ నుండి ఈ నిబంధన అమల్లోకి రానుంది. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఈ నిర్ణయానికి మద్దతు తెలుపుతుండగా, మరికొందరు తమ జీవనోపాధి, అవినీతికి ఆస్కారంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**'మరాఠీ' భాషా పరిజ్ఞానాన్ని తప్పనిసరి:**

రాష్ట్రవ్యాప్తంగా మోటార్ రవాణా శాఖ తనిఖీ డ్రైవ్‌లను నిర్వహిస్తుందని రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డ్రైవర్లకు మరాఠీ చదవడం, రాయడం వచ్చో లేదో ధృవీకరించడానికి 59 ప్రాంతీయ, ఉప-ప్రాంతీయ కార్యాలయాలలో వారిని స్క్రీనింగ్ చేస్తారు. ఈ నిబంధన ఇప్పటికే లైసెన్సింగ్ నిబంధనలలో భాగమేనని, అయితే ఫిర్యాదులు రావడంతో ఇప్పుడు దీనిని కఠినంగా అమలు చేస్తున్నామని సర్నాయక్ స్పష్టం చేశారు. "ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, ఛత్రపతి సంభాజీనగర్, నాగ్‌పూర్ నుండి చాలా మంది డ్రైవర్లు మరాఠీ మాట్లాడలేకపోతున్నారని లేదా ఉద్దేశపూర్వకంగా మాట్లాడటం లేదని ఫిర్యాదులు అందాయి" అని ఆయన పేర్కొన్నారు. అధికార భాషను గౌరవించడం ఒక "వృత్తిపరమైన బాధ్యత" అని ఆయన తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు.

**ప్రభుత్వ నిర్ణయానికి చాలా మంది మద్దతు**

అయితే, ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు లభించింది. ఈ చర్యను స్వాగతిస్తూ, అనిల్ దేశాయ్ ఇది కొత్త నిబంధన కాదని, ఇప్పటికే ఉన్న నిబంధనను అమలు చేయడమేనని వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ, "ఇందులో తప్పేమీ లేదు. ఇతర రాష్ట్రాలకు చెందిన చాలా మంది డ్రైవర్లు ఇప్పటికే మరాఠీ మాట్లాడతారు. అది అధికారిక భాష కాబట్టి, ఇది పూర్తిగా సముచితమైనది" అని అన్నారు. కొంతమంది డ్రైవర్లు కూడా ఈ అభిప్రాయాన్ని సమర్థించారు. మరాఠీ నేర్చుకోవడం వల్ల ప్రయాణికులతో మరింత బాగా మమేకమవ్వగలుగుతున్నామని పేర్కొన్నారు. 1990 నుండి ముంబై సెంట్రల్‌లో టాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్న అశోక్ దుబే, తనకు ఆ భాషలో సుమారు 50% అర్థమవుతుందని, ఒక నిర్దిష్ట రాష్ట్రంలో పనిచేసే ప్రతి ఒక్కరూ అక్కడి స్థానిక భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. 27 ఏళ్లుగా భిండి బజార్ ప్రాంతంలో నివసిస్తున్న జార్ఖండ్ వాసి అయిన బసంత్ యాదవ్, తాను క్రమంగా మరాఠీ నేర్చుకున్నానని, ఇప్పుడు దానిని అనర్గళంగా మాట్లాడగలనని అన్నారు.

**కొంతమంది వాహన డ్రైవర్ల ప్రశ్నలు ఏంటంటే..**

ములుండ్‌కు చెందిన ఆటో డ్రైవర్ రూపేష్ చౌదరి ఈ నిర్ణయాన్ని ప్రశ్నించారు. "డ్రైవర్లు ఇప్పటికే హిందీ, మరాఠీ లేదా ఇతర భాషలలో మాట్లాడుతున్నారు. ఒకవేళ మరాఠీని తప్పనిసరి చేస్తే, దాన్ని నేర్చుకోవడానికి ప్రభుత్వం వారికి సహాయం చేస్తుందా?" అని ఆయన అడిగారు. జరిమానాలు విధించడం కాకుండా, డ్రైవర్లకు సహాయం, శిక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com